# ఓబద్యా
# ప్రవచనం

## ఓబద్యాకు వచ్చిన దర్శనం

1 ఓబద్యాకు వచ్చిన దర్శనం.

ప్రభువైన యెహోవా ఎదోము గురించి ఇలా చెప్తున్నారు:
మేము యెహోవా నుండి ఒక సందేశం వచ్చింది,
"లెండి! ఎదోము మీద యుద్ధానికి వెళ్దాం"
అని చెప్పడానికి దేశాలకు ఒక దూత పంపబడ్డాడు.

2 "చూడు, నేను నిన్ను దేశాల్లో అల్పమైన దానిగా చేస్తాను;
నీవు పూర్తిగా తృణీకరించబడతావు.
3 నీ హృదయ గర్వం నిన్ను మోసం చేసింది,
బండ సందుల్లో నివసించేదానా,
కొండ శిఖరాల మీద నివాసం ఏర్పరచుకున్నదానా,
'నన్ను ఎవరు క్రిందకు పడవేయగలరు?'
అని నీలో నీవనుకుంటావు.
4 నీవు గ్రద్దలా పైకి ఎగిరి,
నక్షత్రాలలో నీ గూడు కట్టుకున్నా,
అక్కడినుండి నేను నిన్ను క్రిందికి పడవేస్తాను"
అని యెహోవా చెప్తున్నారు.
5 "ఒకవేళ నీ మీదికి దొంగలు వస్తే,
రాత్రివేళ దొంగలు వస్తే
ఎంతగా నాశనం చేస్తారో కదా!

వారికి కావలసినంత వారు దోచుకుంటారు కదా?
ద్రాక్షలు పోగుచేసుకునేవారు నీ దగ్గరకు వస్తే,
వారు కొన్ని ద్రాక్షలు వదిలిపెడతారు కదా?
6 ఏశావు సంతతివారిని పూర్తిగా దోచుకుంటారు,
వారు దాచిన నిధులన్నిటిని దోచుకుంటారు!
7 నీతో సంధి చేసుకున్న వారు నిన్ను తమ సరిహద్దు వరకు తరిమివేస్తారు;
నీ స్నేహితులు నిన్ను మోసం చేసి నీ మీద గెలుస్తారు;
నీ ఆహారం తిన్నవారు నీకోసం ఉచ్చు పెడతారు,
నీవు దానిని తెలుసుకోలేవు.

8 “ఆ రోజున, యెహోవా ఇలా ప్రకటిస్తున్నారు,
నేను ఎదోము జ్ఞానులను,
ఏశావు పర్వతాల్లో వివేకులను నాశనం చేయనా?
9 తేమానూ! నీ వీరులు భయపడతారు,
ఏశావు పర్వతాల్లో ఉంటున్న ప్రతి ఒక్కరు,
సంహరించబడి కూలిపోతారు.
10 నీ సోదరుడైన యాకోబు మీద చేసిన దౌర్జన్యాన్ని బట్టి,
నీకు అవమానం కలుగుతుంది;
నీవు ఎప్పటికీ లేకుండా నాశనమవుతావు.
11 అపరిచితులు అతని ఆస్తులను తీసుకెళ్లినప్పుడు,
విదేశీయులు అతని గుమ్మాల్లోకి వచ్చి,
యెరూషలేము మీద చీట్లు వేసిన రోజున,
నీవు దూరంగా నిలబడ్డావు,
నీవు వారిలో ఒకనిగా ఉన్నావు.
12 నీ సోదరునికి దురవస్థ కలిగిన రోజు,
నీవు సంతోషించకూడదు,
యూదా ప్రజల నాశన దినాన
వారిని చూసి ఆనందించకూడదు,
వారి శ్రమ దినాన,

